క్లుప్తంగా

బి.రాజేరులో వైద్య శిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

బొండపల్లి: మండలంలోని బి.రాజేరు గ్రామంలో విశాఖపట్నానికి చెందిన అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువా రం నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ ప్రారంభించా రు. సుమారు 300 మందికి వివిధ విభాగాలకు చెందిన 12 మంది వైద్య నిపుణులు వైద్యసేవలందించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. వీరికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు హరికిశోర్, శేఖర్, లలిత, గణేష్, కృష్ణ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం



ఫీల్డ్ అసిస్టెంట్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలోని పెదకాద పంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమితులైన నాగిరెడ్డి వెంకట్‌కు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న వారందరికీ పని కల్పించాలని, ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం అందేలా వేతనదారులతో పనులు చేయించాలని సూచించారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలను భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ ఏపీఓ సత్యవతి, ఈటీపీ ఆర్డీ వాణిశ్రీ,, పెదకాద ఎంపీటీసీ నాగిరెడ్డి సత్యం,ఉపసర్పంచ్ సామిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.


నేడు వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

దత్తిరాజేరు: మండలంలోని దత్తి గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వ హించనున్నట్టు ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు, లక్ష్మి దంపతులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రామానుజ చినజీయర్‌స్వామి మంగళ శాసనాలతో ఉదయం 8 గంటలకు 108 కలశాలతో పంచామృతాభిషేకం,ప్రత్యేక పూజలు, స్వామి వారి కల్యాణం, తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆలయం వద్ద మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేయనున్నట్టు తెలిపారు.

మెరకముడిదాంలో ఆసరా సంబరాలు రేపు

మెరకముడిదాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల8న మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ పి.రామకృష్ణ, వెలుగు ఏపీఎం కెల్ల ఉమామహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలానికి సంబంధించిన ఆసరా లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా హనుమాన్ విజయోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

గజపతినగరం: పురిటిపెంట అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విజయోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి అర్చకులు రామకృష్ణ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

న్యాయవాదుల నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

బొండపల్లి: దేశ రాజధాని డిల్లీలోని కోర్టులో న్యాయవాది వీరేంద్రకుమార్‌పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బిత్రా సూర్యారావు డిమాండ్ చేశారు. గజపతినగరం ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ కోర్టు ఎదుట న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులుపై రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి తొత్తడి దేవుడు, ఉపాధ్యక్షుడు పి.ఆదినారాయణ, ట్రెజరర్ లెంక రాంబాబు, న్యాయవాదులు రాపాక సాయి, జెర్రి జగదీష్, కలిశెట్టి రామునాయుడు, చప్పా తిరుపతిరావు, యు.రమేష్‌రాజు పాల్గొన్నారు.

ఇంటి వద్దే మెరుగైన వైద్యం



చీపురుపల్లి: రామలింగాపురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ శిరీష



వేపాడ: నీలకంఠరాజపురంలో మందులు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి



గంట్యాడ: సిరిపురంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ హైమావతి, తదితరులు



గజపతినగరం రూరల్: కొణిశ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ తవుడు



కొత్తవలస: వియ్యంపేటలో 104 వాహనానికి జెండా ఊపుతున్న ఎంపీపీ గోపెమ్మ, తదితరులు



కొత్తవలస: బలిఘట్టంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు శివ



బొండపల్లి: గొల్లుపాలెంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



.మెరకముడిదాం: ఊటపల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది



బొండపల్లి: గరుడుబిల్లిలో సేవలందిస్తున్న వైద్యసిబ్బంది



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోనూరులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ గురునాయుడు



జామి:లొట్లపల్లిలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అరుణ



గుర్ల: చింతపల్లిపేటలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



దత్తిరాజేరు: పెదమనాపురంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి



దత్తిరాజేరు: మరడాంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు



శృంగవరపుకోట: గోపాలపల్లిలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



లక్కవరపుకోట: మల్లివీడులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



వేపాడ: పాటూరులో 104 వాహనానికి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలు వస్తే ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పని లేకుండా, వారికి ఇంటివద్దే వైద్యం అందించేందుకు సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే కొన్ని నెలలుగా ఈ ప్రోగ్రాం ట్రయల్ రన్ నిర్వహించారు. గురువారం నుంచి ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజాప్రతినిధులు, నాయకులు 104 వాహనాలకు జెండా ఊపి 'ఫ్యామిలీ డాక్టర్' సేవలను ప్రారంభించారు. ఎస్.కోట మండలంలో గోపాలపల్లిలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకప్పుడు వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, నేడు వైద్యులే మన ఇంటికి వచ్చి సేవలందించేలా సీఎం జగన్ 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. కార్యక్రమాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

కొత్తవలస: క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. కొత్తవలస సచివాలయం–1 పరిధి 202 కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, పార్టీ నాయకులు పి.ఎస్.ఎన్.పాత్రుడు, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్‌'ను విజయవంతం చేద్దాం

● నేటి నుంచి ప్రారంభం



శృంగవరపుకోట: గృహసారథులకు 'మానమ్మకం నువ్వే జగన్' కిట్లు అందజేస్తున్నఎమ్మెల్యే శ్రీనివాసరావు, హర్షవర్ధన్‌రెడ్డి



గుర్ల: మానమ్మకం నువ్వే జగన్' కిట్లును అందజేస్తున్న నాయకులు

శృంగవరపుకోట: శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న 'జగనన్నే మా భవిష్యత్' 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ధర్మవరం సచివాలయ పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి మనం కంకణబద్ధులం కావాలని దిశానిర్దేశం చేశారు. జేసీఎస్ రీజనల్ కో–ఆర్డినేటర్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి, మేలును వివరించాలని, పచ్చ మీడియా, టీడీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. అనంతరం గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.వెంకటరావు, ఎంపీటీసీ డి.కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

గుర్ల: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు అన్నారు. తాటిపూడి, తాతావారి కిట్టాలిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంపై గృహసారథులకు గురువారం అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూ రు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్'

చీపురుపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, బెల్లాన వంశీకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం నుంచి 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం అన్ని సచివాలయాల పరిధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రారంభిస్తారని చెప్పారు.

10న మంత్రి బొత్స పర్యటన

చీపురుపల్లి మండలంలో ఈనెల 10వ తేదీన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ పర్యటించనున్నారని నాయకులు అనంతం, వంశీకృష్ణ తెలిపారు. 10న ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని, మధ్యాహ్నం 3 గంటలకు కర్లాంలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, పీఏసీఎస్ భవనం, పీహెచ్‌సీ అదనపు భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం అదే గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు పతివాడ రాజారావు, ఇప్పిలి గోవింద, దన్నాన జనార్ధనరావు, సువ్వాడ అప్పలనాయుడు, గిరడ రాందాసు, బాణాన శ్రీనివాసరావు, చందక గురునాయుడు, దాలయ్య, చింతాడ లక్ష్మణ, ఇప్పిలి తిరుమల పాల్గొన్నారు.



చీపురుపల్లి: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నేడు పురిటిపెంటలో 'జగనన్నే మా భవిష్యత్' ప్రారంభం



ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: నియోజకవర్గస్థాయిలో గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామంలోని మామిడిబంద కాలనీలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్, ఏఎంసీల చైర్మన్‌లు, మండలాల జేసీఎస్ కన్వీనర్లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు, పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం ప్రారంభించాలని, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పూరిల్లు దగ్ధం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కోనూరు గ్రామంలో దొర అప్పలకొండమ్మకు చెందిన పూరిల్లు బుధవారం అర్ధరాత్రి దగ్ధమయ్యింది. ప్రమాదంలో ఇంటితో పాటు ఇంటిలో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఈఇంట్లోనే టిఫిన్ దుకాణం నడుపుకుంటూ జీవిస్తున్నానని, అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయానని బాధితురాలు అప్పలకొండమ్మ వాపోయింది. ఆర్ఐ అచ్యుతరావు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

కొత్తవలస: మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బొడ్డు దేవి హెచ్చరించారు. సీఐ ఎస్.బాలసూర్యారావు ఆధ్వర్యంలో కొత్తవలస పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనచోదకులకు అపరాధ రుసుం విధించారు. ద్విచక్రవాహనాలు నడుపుతున్న ఎనిమి ది మైనర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బైకులను సీజ్ చేశారు.

బ్రౌన్ రైస్ పంపిణీ

జామి: మండలంలోని అలమండ గ్రామంలో వైద్యుడు గేదెల తిరుపతి ఆధ్వర్యంలో 400 మందికి ఒక్కొక్కరికీ 1,500 గ్రాముల చొప్పున మీదుగా బ్రౌన్ రైస్ పంపిణీ చేశారు. సుగర్ వ్యాధిగ్రస్తులు బ్రౌన్ రైస్ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అన్నారు. సామాజిక సేవలో భాగంగా ఈరైస్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలను గుర్తిస్తున్న నేషనల్ హైవే డీఈఈ నర్సింగరావు

బొండపల్లి: మండల కేంద్రంలో జాతీయ రహదారి–26కు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను నేషనల్ హైవే అధికారులు గురువారం తొలగించారు. బొండపల్లిలో సర్వే నంబర్ 6/16లో కొంత జాతీయ రహదారి–26కు చెందిన కొంత భూమి ఉంది. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారు. ఈ ఆక్రమణలపై రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులకు ఇటీవల ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. స్పందించిన నేషనల్ హైవే డీఈఈ నర్సింగరావు తన సిబ్బందితో ఆ ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. ఆక్రమణలను గుర్తించి హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.